క్లుప్తంగా

ఇరుగులమ్మకు పూజలు



పూజలందుకున్న ఇరుగులమ్మ

సిద్దవటం : మండలంలోని సిద్దవటం గ్రామ శివారులో మూలపల్లె క్రాస్ రోడ్డు వద్ద పెన్నానది ఒడ్డున వెలసిన ఇరుగులమ్మ అమ్మ వారికి ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారని ఆలయ పూజారి వెంకటర మణ అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమా లను నిర్వహించారు. కొందరు భక్తులు అమ్మ వారికి భోనాలు సమర్పించి మొక్కుబడులను చెల్లించి, తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పూజారి వెంకటరమణ తెలిపారు.

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ ఓబన్న

సిద్దవటం : విద్యార్థులు ఎన్నికల్లో లేనిపోని గొడవలకు వెళ్లి అనవసరమైన కేసుల్లో ఇరుక్కొని ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకో వద్దని ఎస్ఐ పెద్ద ఓబన్న తెలిపారు. సిద్దవటం మండలంలోని టక్కోలి గ్రామ పంచాయతీ పరిధిలోని మసీదు వద్ద ఆదివారం విద్యార్థు లకు ఎస్ఐ పెద్దఓబన్న కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన వసర రాద్ధాంతాలకు వెళ్లి సమస్యలు తెచ్చుకో వద్దని, విద్యార్థులు ఆలోచించాలన్నారు. మీ ఉజ్వల భవిష్యత కోసం ఆలోచించి, సత్ ప్రవ ర్తనతో కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలు క్రమశిక్షణతో ఉం డేటట్లు చూడాలని తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరిం చాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

తల్లి ప్రేమ వెలకట్టలేనిది



మాతృమూర్తులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : మన జీవితంలోని అసాధారణ మైన మహిళలకు వారు మన కోసం చేసిన త్యాగాలకు కృతజ్ఞతలు అని ప్రభుత్వవిప్ కొర ముట్ల శ్రీనివాసులు తెలియజేశారు. ఆదివారం మదర్స్ డే సందర్భంగా పట్టణంలోని లూథ రన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మను రోజు గౌరవించాలన్నారు. అమ్మ ప్రేమ వెలకట్టలేనిదని తెలియజేశారు. పిల్లల జీవితంలో తల్లుల పాత్ర కీలకమన్నారు. మాతృత్వ గొప్పతనం, తల్లులు చేసే త్యాగాల గురించి వివరించారు. తల్లుల సంరక్షణ బిడ్డల బాధ్యతన్నారు. అమ్మ ప్రేమ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. అలాగే మాతృది నోత్సవం సందర్భంగా మాతృమూర్తులకు తమవంతు సహాయం అందజేసి మదర్స్‌డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాతృమూర్తులను సత్కరించారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఉప సర్పంచ్ తోట సాయి, ఎంపీటీసీ మల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి



పీలేరురూరల్ : స్థానిక బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల జ యంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శంకర భగవత్పాదుల వారి చిత్రపటానికి పూ లమాలలతో అలంకరించి మంగళ నీరాజన ములు అర్పించారు. సంఘం అధ్యక్షుడు తెనా లి శేషగిరిరావు మాట్లాడుతూ సమాజంనకు భ గవంతులపై భక్తిశ్రద్ధలు కల్పించుతూ శంకరా చార్యులు బోధనలు చేయుచూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయుచూ హిందూ ధర్మం గురించి అద్వైత బోధనలు తెలి యజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఉద్యా ఫణీంద్రశర్మ, రిటైర్డ్ ఎంఈవో రెడ్డి సుబ్ర మణ్యం, కిరణ్‌కుమార్‌శర్మ, అప్పిస్వామి, ఆ నంద్‌స్వామి, కృష్ణప్రసాద్‌స్వామి, సంతోష్‌స్వా మి, తెనాలి గిరిధర్‌రావు, శ్రీకాంత్, లలితాంబ, రెడ్డిబావిక, మధుబాల, భరత్ పాల్గొన్నారు.

అభివృద్ధి హొయలు.. మారిన ఊర్లు

- సమస్యల పరిష్కార వేదికలుగా సచివాలయాలు
- మెరుగైన విద్యే లక్ష్యంగా చర్యలు
- రోడ్ల నిర్మాణంతో తగ్గిన ప్రయాణభారం
- ఐదేళ్లలో రాజంపేట, రైల్వేకోడూరుల్లో రూ. వందల కోట్లతో అభివృద్ధి పనులు



అన్నమాచార్య యూనివర్శిటీ

రాజంపేట : రాజంపేట నియోజకవర్గంలో 2019–2024 మధ్య కాలంలో అభివృద్ధి రాజ్యమేలిం ది. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన నవరత్నాలు గడప గడపకు సంక్షేమం వెళ్లింది. ప్రతి ఇంటిలో మేలు జరి గింది. అలాగే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో రాజంపేట మున్సిపాలి టీకి రూ.100 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరి గింది. డీపీఆర్ కూడా పూర్తి చేసుకుంది. నందలూరు సౌమ్యనాథాలయంలో టీటీడీలో విలీనం చేయడం తో అభివృద్ధి, మెరుగైన సౌకర్యాలు ఏర్పడ్డాయి. రైతులకు సంబంధించి డా.వైఎస్సార్ అగ్రికల్చర్ ల్యాబ్ ఏర్పాటైంది. పింఛా రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి చేసుకుంది. రూ.21 కోట్ల వ్యయంతో రాజంపేట ప్రాంతీయ వైద్యశాల నూతనంగా రూపుదిద్దుకుంది. అధునాతనమైన వైద్యసేవలు, సౌకర్యాల కల్పన చోటు చేసుకుంది. వంద పడకల సామర్థ్యంతో పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అం దించారు. అలాగే సిద్ధవటం 30 పడకల ఆసుపత్రి ఏర్పాటైంది. నందలూరు, వీరబల్లి, సుండుపల్లె, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల్లో వైద్య, విద్య రం గాలకు సంబంధించి సరికొత్త హంగులు అద్దుకున్నాయి. నాడు–నేడు తో విద్యాలయాలకు నూతన శోభను సంతరించుకున్నాయి. ఈ విధంగా అన్ని వర్గాలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం పాలన సాగించింది. ఒంటిమిట్ట రాములోరి కల్యాణ వేదిక వద్ద ఈ యేడాది 54 అడుగుల జాంబవంతుని విగ్రహం రూ.45 లక్షల వ్యయంతో ఏర్పాటైంది. ఈ ఐదేళ్లలో ఒంటిమిట్ట ఆధ్యాత్మికంగా పుంతలు తొక్కింది. కడప – రేణిగుంట జాతీయ రహదారిలో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో కడప–రేణిగుంట నూతన జాతీయ రహదారి నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు.

ఇంటివద్దకే ప్రజలకు వైద్యం

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేశారు. గతంలో ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచారు. ముఖ్యంగా 104 ద్వారా గ్రామా లలోని ఇంటివద్దనే వైద్య సేవలందించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి కుటుంబానికి రూ.25 లక్షలు ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారు. అలాగే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల సమ స్యలను పరిష్కరించడంతోపాటు వారికి కావాల్సిన క్యాస్ట్, ఇన్కమ్ తదితర సర్టిఫికెట్లను ఇంటివద్దకే అం దించిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు.



ఒంటిమిట్టలో ఏర్పాటైన 53 అడుగుల జాంబవంతుని విగ్రహం



లేబాక జెడ్పీహెచ్ఎస్‌లో అమెరికన్ ఇంగ్లిష్‌ను బోధిస్తున్న దృశ్యం



కడప - రేణిగుంట జాతీయ రహదారి నిర్మాణం మాడల్



90శాతం పనులు పూర్తి చేసుకున్న ఫించా రిజర్వాయర్



పుల్లంపేట: రంగంపల్లి గ్రామ సచివాలయం



రూ.21 కోట్లతో వంద పడకల ప్రాంతీయ వైద్యశాల



సిద్దవటంలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్



రైల్వేకోడూరు అర్బన్ : రూ.15 కోట్లతో నిర్మించిన సీహెచ్‌సీ



నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం



రూ.2 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు



రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్న పేషెంట్



చిట్వేలి గ్రామ సచివాలయం



పెద్దపల్లి రైతు భరోసా కేంద్రం



కాన్పుల వార్డులో ఏర్పాటు చేసిన ఇంక్యుబేటర్స్

పోలింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు



అనంతంపల్లి వద్ద పోలింగ్‌కు సిద్ధంగా ఉన్న బూత్

పుల్లంపేట : మండలం వ్యాప్తంగా సోమవారం నిర్వ హించే ఎన్నికలకు 45 బూత్‌లు సిద్ధంగా ఉన్నట్లు తహసీల్దార్ వెంకటనారాయణ తెలిపారు. పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలు వారి ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవా లన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

పెనగలూరు (ఓబులవారిపల్లె) : రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు మండలంలో 41 బూత్‌లలో ఎన్నికలు జరిగేందుకు అధికారులు సిద్ధం చేశారు. మండలంలో 31329 మంది ఓటర్లు తమ ఓటును సద్వినియోగం చేసుకోనున్నారు. అందులో మహిళలు 15,848 ఉండగా, పురుషులు 15,481 మంది ఉన్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది.

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు

- 2000 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా
- పోలింగ్ కేంద్రంలోకి ఫోన్లు అనుమతించేది లేదు
- జిల్లా ఎస్పీ కృష్ణారావు వెల్లడి

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరి గేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. మదనపల్లె జెడ్పీహైస్కూల్‌లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేం ద్రంలో కేంద్రసాయుధబలగాలు, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు, తమిళనాడు, కర్నాటక బలగాలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సార్వత్రిక ఎన్నికల పోలిం గ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ ఆధ్వ ర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీసులు ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతం గా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు 30 యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజ న్‌లోని 67 సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత పటిష్ట మైన భద్రతతో పాటుగా ప్రత్యేక నిఘా ఏర్పాటుచే శామన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100, 200 మీటర్ల దూరంలో ప్రజలు ఎవరూ గుమికూడరాదని సూచించారు. సిబ్బంది ఉదయం పోలింగ్ సమ యంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేం ద్రాల వద్ద బందోబస్తు, ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉం డాలన్నారు. రూట్‌మొబైల్ ఇన్‌చార్జ్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికా రులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు క్యూలైన్ పాటిస్తూ ఓటుహక్కును వినియోగించుకునేలా చూడా లన్నారు. క్యూలైన్‌ల నిర్వహణకు ఎన్ఎస్ఎస్ వలం టీర్లను వినియోగించుకోవాలని, వీరిని సులభంగా గుర్తు పట్టేందుకు వైట్ టీషర్టులు ప్రత్యేకంగా అంది స్తున్నామన్నారు. అలాగే పోలింగ్‌కేంద్రాల్లోకి రాజకీ యపార్టీల ఏజెంట్లు, వారి సహాయకులు మొబైల్ ఫోన్లను తీసుకెళ్లేందుకు వీలులేదన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా, ఘర్షణ వాతావరణం ఏర్పడినా నిమిషాల వ్యవధిలో అక్కడకు పోలీసు బలగాలు చేరుకునేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఓట ర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే సీ–విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫిర్యాదుచేయడంతో పాటు 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజ న్‌లో ఎన్నికల నిర్వహణకు 2 డీఎస్పీలు, 9 మంది ట్రైనీ ఐపీఎస్‌లు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్‌సిబ్బం ది, ఎస్ఎస్‌బీ, కర్నాటక, తమిళనాడు పోలీస్‌బల గాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, మాజీ సైనికులు సుమారు 2,000 మందిని వినియోగిస్తున్నామ న్నారు. సమావేశంలో డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు వలీబాషు, యువరాజు, సద్గురుడు పాల్గొన్నారు.



ఎన్నికల విధులపై పోలీస్, కేంద్రసాయుధ బలగాలకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు

భక్తులతో పోటెత్తిన శ్రీరెడ్డెమ్మకొండ

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం అశేష భక్తజనసందోహంతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, అభి షేకాలు నిర్వహించారు. సంతనాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా ప్రసిద్ధిపొందిన అమ్మవారి ఆలయా నికి వేకువజాము నుంచే భక్తుల సందడి మొదలైం ది. ఆలయకిందిభాగంలోని దిగువ తొట్లివారిప ల్లెలో పంపిణీ చేసే ఆకు పసరును సేవించిన మహి ళలు అమ్మవారి కోనేట్లో పవిత్ర స్నానమాచరిం చిచారు. తడిబట్టలతోనే అమ్మవారి ఎదుట సం తాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మ వారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మెట్లకు పసుపు కుంకుమలు, కర్పూర హారతులతో పూజలు నిర్వహించిన పలువురు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



సంతానం కోసం అమ్మవారి ఎదుట వరపడిన మహిళలు

వైద్యరంగంలో కీలకమైనది నర్సింగ్

మదనపల్లె : వైద్యరంగంలో నర్సింగ్ ఉన్నతమైన సేవా ప్రక్రియ అని నర్సింగ్ సూపరింటెండెంట్‌లు నాగశ్రీ, మంజు, హేమలతలు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రోగి ఆస్పత్రికి వచ్చిన దగ్గర నుంచి కోలుకుని ఇం టికి వెళ్లే వరకు వెన్నంటి ఉండి సేవలు చేసే వారు నర్సులేనన్నారు.

కరోనా సమయంలో వైద్యులతో పాటు నర్సులు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. మం దులు, చికిత్సతో పాటు రోగి ఒక వ్యాధి నుంచి కోలుకునేందుకు సరైన సంరక్షణ ఎంతగానో దోహదం చేస్తుందని, 24 గంటలు రోగి సంరక్షణలో నిమగ్నమైన వైద్యుల కంటే నర్సులదే పెద్ద బాధ్యత ని, వారి సేవలను పురస్కరించుకుని, వైద్యరంగం లో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాత నాన్ని ఫ్లోరెన్స్ నైటింగేల్ తీసుకొచ్చినట్లు తెలిపారు.



నర్సింగ్ సూపరింటెండెంట్లను సన్మానిస్తున్న సిబ్బంది

లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలు ప్రారంభం

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం సీటీఎంలో ఆదివారం శ్రీ లక్ష్మి నరసిం హస్వామి బ్రహోత్సవాలు అంకుర్పా రణ చేశారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అంకుర్పార ణన సందర్భంగా ఉభయదారులు, అర్చకులు కంకణధారణ చేశారు. సోమవారం ధ్వజారోహణతో ఉత్స వాలు ప్రతి రోజు జరుగుతాయని నిర్వా హకులు తెలిపారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలి

కడప కార్పొరేషన్ : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి



పీలేరురూరల్ : స్థానిక బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శంకర భగవత్పాదుల వారి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి మంగళ నీరాజనములు అర్పించారు. సంఘం అధ్యక్షుడు తెనాలి శేషగిరిరావు మాట్లాడుతూ సమాజంనకు భగవంతులపై భక్తిశ్రద్ధలు కల్పించుతూ శంకరాచార్యులు బోధనలు చేయుచూ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయుచూ హిందూ ధర్మం గురించి అద్వైత బోధనలు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి ఉద్యా ఫణీంద్రశర్మ, రిటైర్డ్ ఎంఈవో రెడ్డి సుబ్రమణ్యం, కిరణ్‌కుమార్‌శర్మ, అప్పిస్వామి, ఆనంద్‌స్వామి, కృష్ణప్రసాద్‌స్వామి, సంతోష్‌స్వామి, తెనాలి గిరిధర్‌రావు, శ్రీకాంత్, లలితాంబ, రెడ్డిబావిక, మధుబాల, భరత్ పాల్గొన్నారు.

భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు



విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్‌ఐ ఓబన్న

సిద్దవటం : విద్యార్థులు ఎన్నికల్లో లేనిపోని గొడవలకు వెళ్లి అనవసరమైన కేసుల్లో ఇరుక్కొని ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్‌ఐ పెద్ద ఓబన్న తెలిపారు. సిద్దవటం మండలంలోని టక్కోలి గ్రామ పంచాయతీ పరిధిలోని మసీదు వద్ద ఆదివారం విద్యార్థులకు ఎస్‌ఐ పెద్దఓబన్న కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనవసర రాద్ధాంతాలకు వెళ్లి సమస్యలు తెచ్చుకోవద్దని, విద్యార్థులు ఆలోచించాలన్నారు. మీ ఉజ్వల భవిష్యత కోసం ఆలోచించి, సత్ ప్రవర్తనతో కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పిల్లలు క్రమశిక్షణతో ఉండేటట్లు చూడాలని తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

ఇరుగులమ్మకు పూజలు



సిద్దవటం : మండలంలోని సిద్దవటం గ్రామ శివారులో మూలపల్లె క్రాస్ రోడ్డు వద్ద పెన్నా నది ఒడ్డున వెలసిన ఇరుగులమ్మ అమ్మవారికి ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారని ఆలయ పూజారి వెంకటరమణ అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం , అలంకరణ, సహస్రనామార్చన, కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొందరు భక్తులు అమ్మవారికి భోనాలు సమర్పించి మొక్కుబడులను చెల్లించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పూజారి వెంకటరమణ తెలిపారు.

108లో ప్రసవం



తల్లీ, బిడ్డతో 108 సిబ్బంది

పెద్దతిప్పసముద్రం: పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణి మహిళకు 108 సిబ్బంది ఆదివారం సుఖ ప్రసవం చేశారు. మండలంలోని రంగసముద్రంకు చెందిన లోకేష్ భార్య లక్ష్మికి పురిటి నొప్పులు రావడంతో 108కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. హుటాహుటిన 108 పైలెట్ మదన్‌మోహన్, ఈఎంటీ అనిల్ ఘటనా స్థలానికి చేరుకుని గర్భిణి మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో సిబ్బంది వాహనంలోనే సుఖ ప్రసవం చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండటంతో ఇద్దరినీ బి.కొత్తకోట సీహెచ్‌సీకి తరలించామని 108 సిబ్బంది పేర్కొన్నారు.

లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలు ప్రారంభం

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం సీటీఎంలో ఆదివారం శ్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహోత్సవాలు అంకుర్పారణ చేశారు. ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అంకుర్పారణన సందర్భంగా ఉభయదారులు, అర్చకులు కంకణధారణ చేశారు. సోమవారం ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రతి రోజు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు చేరిన సిబ్బంది, సామగ్రి

- ప్రత్యేక వాహనాల ద్వారా తరలింపు
- భారీ బందోబస్తు మధ్య సార్వత్రిక ఎన్నికలు
- రాయచోటిలో 292 పోలింగ్ కేంద్రాలు.. 2,55,168 మంది ఓటర్లు
- ఎన్నికలకు సర్వం సిద్ధం



రాయచోటిలో పోలింగ్ సామగ్రిని తీసుకునేందుకు వచ్చిన ఉద్యోగులు



రాయచోటిలో ఎన్నికల నిర్వహణకు సామగ్రితో సిద్ధమైన సిబ్బంది



రాయచోటిలో సిబ్బందిని సామగ్రితో బస్సు ఎక్కిస్తున్న పోలీస్ సిబ్బంది



పీలేరులో ఎన్నికల సామగ్రితో అధికారులు

రాయచోటి : సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ప్రత్యేక వాహనాల ద్వారా ఎన్నికల సిబ్బంది తమ సామగ్రిని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. దీంతో రాయచోటిలోని సాయి ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆర్టీసీ బస్సులు నియోజకవర్గంలోని 292 పోలింగ్ కేంద్రాలకు అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థులకు సంబంధించిన సామగ్రిని, సిబ్బందిని తరలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో వెళ్లిన సిబ్బందికి కావాల్సిన మౌలిక వసతులను కల్పించారు.

రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో 292 పోలింగ్ కేంద్రాలలో 2,55,162 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. పోలింగ్ సిబ్బంది తమ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన ఈవీఎంలను స్వాధీనం చేసుకుని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. మొత్తం రాయచోటి నియోజకవర్గం 42 రూట్ల ద్వారా తమ గమ్యానికి బయలుదేరారు. రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో 84 సూక్ష్మ పరిశీలకులను నియమించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని రాయచోటి ఆర్‌ఓ రంగస్వామి అధికారులకు సూచించారు.

పీలేరులో..

పీలేరు : నేడు జరుగనున్న ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్‌వో ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్‌జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రి ప్రత్యేక బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో మొత్తం 281 పోలింగ్ కేంద్రాలకు గానూ పీవోలు 338 మంది, ఏపీవోలు 338, ఇతర పోలింగ్ అధికారులు 1352 మంది విధులకు హాజరు కానున్నట్లు తెలిపారు. 26 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాలు 79 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వివరించారు. నియోజకవర్గంలో మొత్తం 2,34,608 ఓటర్లకు గాను ఇందులో పురుషులు 1,14,962 మంది, స్త్రీలు 1,19,624 మంది, ట్రాన్స్ జెండర్ 22 మంది ఉన్నట్లు తెలిపారు. ఇందులో నూతన ఓటర్లు 31,604 మంది ఉన్నట్లు వివరించారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కేవీపల్లెలో..

కేవీపల్లె : మండలంలో ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అనువుగా ఏర్పాట్లు చేశారు. మండలంలో మొత్తం 31,910 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 15971 మంది, మహిళలు 15938 మంది, ట్రాన్స్ జెండర్ ఒక్కరు ఉన్నారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుండటంతో ఆదివారం సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులను కల్పించినట్లు తహసీల్దార్ ఖాతిజున్ కుబ్రా తెలిపారు. మండలంలోని 16 పంచాయతీలకు గానూ 49 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి చర్యలు చేపట్టారు. వృద్ధులకు వీల్ చైర్లు, బేబి సిట్టింగ్ సెంటర్, ర్యాంపులు, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. 49 పోలింగ్ కేంద్రాలు, ఏడు సెక్టార్లు, 490 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 36,533 మందిలో మహిళలు 17,686, పురుషులు 18,846, ఇతరులు 1 ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో సోమవారం జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు సర్వం సద్ధం చేశారు. మండలంలో మొత్తం 33924 మంది ఓటర్లు ఉండగా అందులో స్త్రీ ఓటర్లు 17022 మంది కాగా, 16902 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మండలంలో మొత్తం 44 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏడు మంది సెక్టోరియల్ అధికారులను ఎన్నికల పోలింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం నియమించారు. మండలంలో సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలైన చెర్లోపల్లె, ఎల్లుట్ల, టి.పసలవాండ్లపల్లె, గుర్రంకొండ గ్రామాల్లో ప్రత్యేక కేంద్రబలగాలను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమరాలను ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక బీఎల్వోలు, సిబ్బంది ఓటర్ల జాబితాలను ఉంచుకుని అవసరమైన వారికి ఓటర్ల స్లిప్పులు పంపిణీ చేసే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. కాగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వికలాంగుల ఓట్లు వేసేందుకు ఆయా సంబంధిత అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.



లక్కిరెడ్డిపల్లెలో పోలింగ్ కేంద్రంలో ఈవీఎంలను సిద్ధం చేసిన దృశ్యం

కలకడలో..

కలకడ : మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఉన్నతాదికారుల ఆదేశాలమేరకు సర్వం సిద్ధం చేసినట్లు తహసీల్దార్ ప్రియదర్శిని తెలిపారు. మండలంలోని 16 పంచాయతీలలో 31 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 27,913 మంది ఓటర్లు ఉండగా మహిళ ఓటర్లు 14,303 మంది, పురుష ఓటర్లు 13,610 మంది ఉన్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత బందోబస్తు ఏర్పాటు చేశారు.

లక్కిరెడ్డిలపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె : మండలంలో 26,568 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సోమవారం జరిగే పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. 13,146 మంది పురుషులు, 13,386 మంది మహిళలు ఆయా పోలింగ్ కేంద్రాలలో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. మండలంలోని 33 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తాగునీటి సౌకర్యంతోపాటు ఓటర్లకు క్యూలైన్ల వద్ద షామియానా సౌకర్యాన్ని కల్పించారు. సీఐ జీవన్ గంగనాథ్‌బాబు, ఎస్‌ఐ విష్ణువర్దన్‌లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



సంబేపల్లెలో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు, సిబ్బంది



కేవీపల్లె పోలింగ్ స్టేషన్ వద్ద అధికారులు



వాల్మీకిపురంలో ఎన్నికలకు సిద్ధం చేసిన పోలింగ్ కేంద్రం



గుర్రంకొండ పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల నిర్వహణ సిబ్బంది



కలకడ : కోన ఉన్నతపాఠశాలలోని పోలింగ్ కేంద్రం



రాయచోటిలో మినీ అసెంబ్లీని తలపించేలా నిర్మాణం జరుపుకున్న మున్సిపల్ భవనం



రాయచోటిలో అందుబాటులో ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనం

దళారులు, సూట్ వ్యవస్థకు చెక్

పులివెందుల రూరల్ : కష్టానికి తగ్గ దిగుబడి, దిగుబడికి తగ్గ ధరలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.చీనీ రైతు లాభాలు ఆర్జించేందుకు దళారీ వ్యవస్థకు స్వస్తి పలికింది. పులివెందులలో గత ఏడాది అక్టోబర్ 10న చీనీకాయల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది. అక్టోబర్ 31 నాటికి 3,544 టన్నుల చీనీ కాయలను రైతుల నుంచి ట్రేడర్లు కొనుగోలు చేశారు. అత్యధిక ధర ప్రస్తుత మార్కెట్‌లో రూ.46వేలు పలికింది. అనంతపురం జిల్లా మార్కెట్ కంటే పులివెందులలో ధరలు బాగా పలుకుతున్నాయి. అందుకు కారణం ఇక్కడ నాణ్యమైన చీనీ కాయలు ఉండటమే. పులివెందులలో సుమారు లక్షల వ్యయంతో జంబో షెడ్డులతో చీనీ కాయల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 10 గదులను నిర్మించారు. చీనీకాయల మార్కెట్‌లో దళారులు, సూట్ వ్యవస్థకు చెక్ పడింది. 10 టన్నులు చీనీకాయలు కొనుగోలు చేస్తే 2టన్నులు సూట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేది. సూట్ ఇవ్వకుంటే ట్రేడర్స్ ముందుకు వచ్చేవారు కారు. ఈ పరిస్థితికి ప్రభుత్వం చెక్ పెట్టింది. మార్కెట్ కమిటీ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి సూట్ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల వద్ద నుంచి కాయలను కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అవకాశం కల్పించింది.

భక్తులతో పోటెత్తిన శ్రీరెడ్డెమ్మకొండ



సంతానం కోసం అమ్మవారి ఎదుట వరపడిన మహిళలు

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో వెలసిన శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయం ఆదివారం అశేష భక్తజనసందోహంతో పోటెత్తింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంతనాన్ని ప్రసాదించే చల్లని తల్లిగా ప్రసిద్ధిపొందిన అమ్మవారి ఆలయానికి వేకువజాము నుంచే భక్తుల సందడి మొదలైంది. ఆలయకిందిభాగంలోని దిగువ తొట్లివారిపల్లెలో పంపిణీ చేసే ఆకు పసరును సేవించిన మహిళలు అమ్మవారి కోనేట్లో పవిత్ర స్నానమాచరించిచారు. తడిబట్టలతోనే అమ్మవారి ఎదుట సంతాన కోసం వరపడ్డారు. మొక్కులు తీరిన భక్తులు అమ్మవారికి బంగారు, వెండి, చీరెసారెలతో మొక్కుబడులు చెల్లించుకున్నారు. పలువురు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మెట్లకు పసుపు కుంకుమలు, కర్పూర హారతులతో పూజలు నిర్వహించిన పలువురు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



పీలేరులో వంద పడకల ఆస్పత్రి



పీలేరులో పార్కు



పీలేరులో గ్రామ సచివాలయం



నాలుగు లేన్ల నిర్మాణం

సార్వత్రిక ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు

- 2000 మంది సిబ్బందితో ఎన్నికల నిర్వహణ
- సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా
- పోలింగ్ కేంద్రంలోకి ఫోన్లు అనుమతించేది లేదు
- జిల్లా ఎస్పీ కృష్ణారావు వెల్లడి

మదనపల్లె : సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. మదనపల్లె జెడ్పీహైస్కూల్‌లోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో కేంద్రసాయుధబలగాలు, పోలీస్‌సిబ్బంది, హోంగార్డులు, తమిళనాడు, కర్నాటక బలగాలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, మాజీ సైనికులకు ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీసులు ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు 30 యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లోని 67 సమస్యాత్మక ప్రాంతాల్లో మరింత పటిష్టమైన భద్రతతో పాటుగా ప్రత్యేక నిఘా ఏర్పాటుచేశామన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100, 200 మీటర్ల దూరంలో ప్రజలు ఎవరూ గుమికూడరాదని సూచించారు. సిబ్బంది ఉదయం పోలింగ్ సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా సమస్య తలెత్తితే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్‌కు చేర్చేవరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రూట్‌మొబైల్ ఇన్‌చార్జ్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు క్యూలైన్ పాటిస్తూ ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. క్యూలైన్‌ల నిర్వహణకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లను వినియోగించుకోవాలని, వీరిని సులభంగా గుర్తు పట్టేందుకు వైట్ టీషర్టులు ప్రత్యేకంగా అందిస్తున్నామన్నారు. అలాగే పోలింగ్‌కేంద్రాల్లోకి రాజకీయపార్టీల ఏజెంట్లు, వారి సహాయకులు మొబైల్ ఫోన్లను తీసుకెళ్లేందుకు వీలులేదన్నారు. ఎక్కడ సమస్య వచ్చినా, ఘర్షణ వాతావరణం ఏర్పడినా నిమిషాల వ్యవధిలో అక్కడకు పోలీసు బలగాలు చేరుకునేలా రూట్‌మ్యాప్ సిద్ధం చేశామన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే సీ–విజిల్ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫిర్యాదుచేయడంతో పాటు 100 కు సమాచారం ఇవ్వాలని కోరారు. మదనపల్లె పోలీస్ సబ్‌డివిజన్‌లో ఎన్నికల నిర్వహణకు 2 డీఎస్పీలు, 9 మంది ట్రైనీ ఐపీఎస్‌లు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్‌సిబ్బంది, ఎస్ఎస్‌బీ, కర్నాటక, తమిళనాడు పోలీస్‌బలగాలు, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, మాజీ సైనికులు సుమారు 2,000 మందిని వినియోగిస్తున్నామన్నారు. సమావేశంలో డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు వలీబాషు, యువరాజు, సద్గురుడు పాల్గొన్నారు.



ఎన్నికల విధులపై పోలీస్, కేంద్రసాయుధ బలగాలకు సూచనలిస్తున్న జిల్లా ఎస్పీ కృష్ణారావు